Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 1 | సంచిక :163 | హైదరాబాద్ | శుక్రవారం | 23.02.2024 | పేజీలు : 6 | రూ 4/-




# 27 లేదా 29వ తేదీన మరో రెండు గ్యారంటీల అమలు

- గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు ఏర్పాట్లు
- విధి విధానాలపై కేబినేట్ సబ్ కమిటీతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

2



**తెలంగాణవీణ, హైదరాబాద్ :** గృహ జ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాలఅమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ లేదా 29వ తేదీన ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కరెంట్ కట్ చేస్తే.. సస్పెండ్



* విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం
* ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే కుట్రలను సహించేది లేదని హెచ్చరిక

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరఫున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తు శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు.

2

# మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర శుభాకాంక్షలు – కేసీఆర్



**తెలంగాణవీణ, హైదరాబాద్ :** తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా , ఇలవేల్పులుగా సబ్బండ వర్గాలచేత పూజలందుకుంటున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా తెలంగాణ తొలిముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కె చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు.రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా తెలంగాణ కుంభమేళా గా ప్రసిద్ధిగాంచిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలో, సమ్మక్క సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడివున్నదని కేసీఆర్ పేర్కొన్నారు. ఒకనాడు కల్లోలిత ప్రాంతంగా నాటి సమైక్యపాలకుల ఏలుబడిలో అలజడులకు గురైన గోదావరీలోయ పరీవాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలం తో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని అన్నారు. రాష్ట్రం నలుమూలలనుంచి దేశవ్యాప్తంగా తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ప్రభుత్వానికి బీఆర్ఎస్ అధినేత సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను కేసీఆర్ ప్రార్థించారు.

## ఇంటర్‌నేషనల్ పాఠశాలలకుదీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ : డిప్యూటీ సీఎం


* రూ.2500 కోట్లతో 100 రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం
* పైలేట్ ప్రాజెక్టుగా మధిర నియోజకవర్గం ఎంపిక
* నియోజకవర్గ కేంద్రాల వారీగా నాలేడ్జ్ కేంద్రాల ఏర్పాటు
* విద్యాశాఖ ఉన్నత అధికారుల సమీక్షలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

2



# డ్యూటీ చేయరా..?

## రెవెన్యూ ఉద్యోగులపై మంత్రి పొంగులేటి ఆగ్రహం



* సచివాలయంలో ఆకస్మిక తనిఖీలు
* రెవెన్యూ విభాగంలోని ఐదు సెక్షన్లలో ఉద్యోగులు గైర్హాజరు
* సమయపాలన పాటించడం లేదని గుర్తించిన మంత్రి
* చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశం

2

## ఆసుపత్రుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశం



కొత్తగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించేందుకు టెక్నికల్ కమిటీని నియమించాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం .

2

# మేడారం అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉన్నది



–జాతర నిర్వహణకు 3.14 కోట్లు ఇచ్చింది: కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి
–రూ.900 కోట్లతో సమ్మక్క, సారక్కల పేరుతో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది
–ఈ ఏడాది నుంచే ప్రవేశాలు.. అత్యధిక సీట్లు గిరిజన బిడ్డలకే
– ఒక పండుగకు జాతీయ హోదా అనే విధానం ప్రభుత్వంలో లేదు
–మేడారం జాతర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది
–వన దేవతలను దర్శించుకున్న బీజేపీ స్టేట్ చీఫ్
–స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్
–ఎత్తు బంగారం ఇచ్చి.. మొక్కు చెల్లించుకున్న కిషన్ రెడ్డి

2

## కాంగ్రెస్ 'చలో సెక్రటేరియట్'లో ఉద్రిక్తత : వైఎస్ షర్మిల అరెస్టు

జగన్.. వైఎస్ఆర్ వారసుడినని ఎలా ప్రకటించుకుంటారు?

2



## తాగు నీటి సరఫరాకే తొలి ప్రాధాన్యం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

★ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి...
★ నాగార్జున సాగర్ నుంచి ఏపీ సాగు నీటికి నీరు తరలించకుండా చూడాలి
★ అవసరమైన తాగు నీటి విడుదలకు కేఆర్ఎంబీకి లేఖ రాయండి
★ నిరుపయోగంగా నీటి వనరులను పునరుద్ధరించాలి..
★ పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి, పురపాలక,నీటిపారుదల శాఖలు కలిసి పని చేయాలి

3

## రాష్ట్ర నీటి వాటా విషయంలో రాజీపడేది లేదు

– జూపల్లి కృష్ణారావు



- కేసీఆర్ హయాంలోనే కృష్ణా జలాల్లో ఏపీ దోపిడీ ఎక్కువైంది
- బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కృష్ణా నీటిని వినియోగించుకోవడంలో విఫలమయ్యాం

2

# 27 లేదా 29వ తేదీన మరో రెండు గ్యారంటీల అమలు

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** గృహ జ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ లేదా 29వ తేదీన ఈ రెండు పథకాలను ప్రారంభించాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి కేబినెట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించే మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే పథకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఇప్పుడు మరో రెండు గ్యారంటీలుగా గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ రెండు పథకాల అమలుకు సంబంధించిన ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. ప్రజా పాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500కు గ్యాస్ సిలిండర్ అందించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా.. ఏజెన్సీలకు చెల్లించాలా..? అందుకు ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు, సాధ్యాసాధ్యాలపై సివిల్ సప్లయిస్, ఆర్థిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాగైనా సరే లబ్ధిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేటట్లు చూడాలని, ప్రజలకు అనువైన విధానాన్నిఅనుసరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అవసరమైతే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరపాలని సూచించారు. ప్రభుత్వం తరఫున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అనుమానాలు అపోహలకు తావు లేకుండా గృహ జ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని సీఎం విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల్లో కార్డు నెంబర్లు, కనెక్షన్ నెంబర్ల తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన వారెవరైనా ఉంటే.. సవరించుకునే అవకాశమివ్వాలని సీఎం సూచించారు. విద్యుత్తు బిల్లు కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లన్నింటా ఈ సవరణ ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్తు శాఖ తగినంత ప్రచారం కూడా చేపట్టాలన్నారు. తప్పులను సవరించుకున్నఅర్హులందరికీ తదుపరి నెల నుంచి ఈ పథకం వర్తింపజేయాలని చెప్పారు. అర్హులందరికీ ఈ పథకంలో లబ్ధి జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం స్పష్టం చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహాన్, ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీ, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కరెంట్ కట్ చేస్తే.. సస్పెండ్

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరఫున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తు శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. సచివాలయంలో గృహజ్యోతి, రూ.500కే సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు ముఖ్యమంత్రి విద్యుత్ కోతలపై సాగుతున్న ప్రచారంపై అధికారులను ప్రశ్నించారు. గతేడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్లు ట్రాన్స్ కో జెన్ కో సీఎండీ రిజ్వీ సమాధానమిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్ స్టేషన్ల పరిధిలో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. దానికి కారణాలు ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సబ్ స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరి చూసుకుంటూ ఉండాలని, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలియజేశారు. అలా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు, ఇతర అంశాలకు సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా కోతలు పెడుతున్నారనే సమచారం తమకు ఉందని సీఎం హెచ్చరించారు. ఎక్కడైనా అయిదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు గల కారణాలపై వెంటనే సమీక్షించుకోవాలని చెప్పారు. సాంకేతిక, ప్రకృతిపరమైన కారణాలు మినహా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కోతలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో డిమాండ్ కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. విద్యుత్తు అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ పీక్ సీజన్కు సరిపడేంత విద్యుత్తును అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్దం చేసుకుంది. ఫిబ్రవరిలో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. గత ఏడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగింది. నిరుడు జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయింది.

## డ్యూటీ చేయరా..?

# రెవెన్యూ ఉద్యోగులపై మంత్రి పొంగులేటి

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** రాష్ట్ర సచివాలయంలోని రెవిన్యూ విభాగంలో సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమయం 11.40 గంటలు అవుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఉద్యోగులు తమ తమ విధులకు హాజరు కాకపోవడంతో మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కొంతమంది ఉద్యోగులు ముందస్తు సమాచారం లేకుండా ఆఫీసుకు రాకపోవడం, మరి కొంతమంది సమయానికి రాకపోవడం బాధ్యతరాహిత్యమని మండిపడ్డారు. అలాంటి వారిపై తక్షణమే ఉన్నతాధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి హాజరు పట్టికలు పరిశీలించారు. రెవెన్యూ విభాగంలోని ఐదు సెక్షన్లో ఏ సెక్షన్ లో కూడా పూర్తిస్థాయిలో ఉద్యోగులు సమయానికి హాజరు కాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు జవాబు దారిగా ఉండాల్సిన అధికారులు విధుల్లో అలక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజా పాలనలో రెవెన్యూశాఖ కీలకపాత్ర వహిస్తుండగా ఇతర విభాగాలకు ఆదర్శంగా ఉండాల్సిన సచివాలయ అధికారులు, సిబ్బందితమ విధుల్లో నిర్లక్ష్యంగా ఉండడం సహించరానిదన్నారు. అధికారులు సిబ్బంది సమయపాలన పాటించి నిజాయితీ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు..

### రాష్ట్ర నీటి వాటా విషయంలో రాజీపడేది లేదు – జూపల్లి కృష్ణారావు

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** కృష్ణా జలాల్లో రాష్ట్రానికి రావాల్సిన వాటా విషయంలో తీవ్ర అన్యాయం జరగడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. నీటి వాటల్లో రాష్ట్రానికి రావాల్సిన వాటా దక్కించుకునే విషయంలో రాజీ పడే సమస్యే లేదని స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వం పోరాడుతుందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించబోమని ఇప్పటికే అసెంబ్లీ లోతీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కృష్ణా జలాల వాటాను 299: 512 టీఎంసీలుగా 2015 నుంచి 2023 వరకు ఒప్పుకొని... ఇప్పుడు తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు 50:50 నీటి వాటాపై పోరాడాలని బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెబుతుండడం శోచనీయమని వ్యాఖ్యానించారు. ఏపీ కేటాయింపును మించి వాడుకుందని, ఈ 299 టీఎంసీలను కూడా తొమ్మిదిన్నర ఏండ్లలో ఏ సంవత్సరం కూడా పూర్తిగా వినియోగించు కోలేకపోవడానికి కేసీఆర్ ప్రభుత్వమే కారణమని ఆయన ధ్వజమెత్తారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులోనూ వివక్ష చూపారని, ఇతర ప్రాజెక్ట్ ల కింద కాలువల పనులను చేపట్టకపోవడం, ప్రాజెక్టులను పూర్తిచేయకపోవడం మూలంగా జిల్లా ప్రజలకు సాగునీరు ఇస్తామన్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు. కాల్వలు, పిల్ల కాల్వల పనులను కూడా పూర్తి చేయలేదని, ఇప్పటివరకు చివరి ఆయకట్టుకు నీరందించలేకపోయారని మంత్రి జూపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మేడారం అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉన్నది



**తెలంగాణవీణ, ములుగు:** మేడారం జాతర నిర్వహణకు, మౌలిక వసతుల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది జాతర నిర్వహణకు మోదీ ప్రభుత్వం రూ.3.14 కోట్లు రాష్ట్ర సర్కారుకు మంజూరు చేసిందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు గురువారం హెలికాప్టర్ లో బేగంపేట నుంచి మేడారం చేరుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఎత్తుబంగారం ఇచ్చి సమ్మక్క, సారక్కలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ' కేంద్ర ప్రభుత్వం గతంలో మేడారం జాతరలో మౌలిక వసతుల కల్పన కోసం రూ.19 కోట్లు మంజూరు చేసింది. ఈసారి కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా సమ్మక్క, సారక్కల జాతర సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు. రూ.900 కోట్లతో వనదేవతల పేరుతో ఏర్పాటు చేయనున్న గిరిజన యూనివర్సిటీ పనులు ఎంత వరకు వచ్చాయని ఆరా తీశారు. నేను రాష్ట్ర సీఎస్ తో మాట్లాడి వివరాలు అందించాను. అంతర్జాతీయ స్థాయిలో అమ్మవార్ల పేరిట యూనివర్సిటీ ఏర్పాటు చేయడం గర్వకారణం. ఇందులో ఈ ఏడాది నుంచే ప్రవేశాలు మొదలవుతాయి. అత్యధిక సీట్లు స్థానిక గిరిజన బిడ్డలకే దక్కుతాయి. తాత్కాలిక సిబ్బంది నియామకం చేపట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జాకారం యూత్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ లో తాత్కాలిక భవనంలో క్లాసులు జరుగుతాయి. ఈ వర్సిటీకి సలహాదారుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యూనివర్సిటీ నిర్మాణ పనులు జరుగుతాయి. ఎన్నికల తర్వాత శాశ్వత భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తాం. ఇప్పటికే ఏజెన్సీలను గుర్తించాం. 337 ఎకరాల భూసేకరణ పూర్తయింది''అని పేర్కొన్నారు.

జాతీయ హోదా అనే విధానం లేదు..

మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇవ్వడం లేదనే కొన్ని విషయాలు సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యంతరం తెలిపారు. ఒక ఫెస్టివల్ కు జాతీయ హోదా కల్పించడం అనే విధానం కేంద్ర ప్రభుత్వంలో ఎక్కడా లేదని ఆయన స్పష్టం చేశారు. టూరిజం, కల్చరల్ మంత్రిగా తాను స్వయంగా ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ములుగు ప్రాంతంలో టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. మేడారం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మరోసారి ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో రైతులు, సబ్బండ వర్గాలు బాగుండాలని సమ్మక్క, సారక్కలను కోరుకున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

# ఇంటర్‌నేషనల్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్స్ : డిప్యూటీ సీఎం

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** ఇంటర్ నేషనల్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు విద్యా శాఖ అధికారులను అదేశించారు. గురువారం డా. బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని డిప్యూటి సీఎం కార్యాలయంలో ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణాలపై విద్యా శాఖ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యంలో పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ వార్షిక సంవత్సరంలో రూ. 2500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 100 ఎస్సీ, బిసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం చేపడుతున్నట్టు వివరించారు. ఒక్కో రెసిడెన్షియల్ భవనానికి ప్రభుత్వం రూ.25 కోట్లు చొప్పున మంజూరు చేసిందన్నారు. భవన నిర్మాణాలకు గాను బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కూడ జరిగినందున భవన నిర్మాణాల పనులు త్వరితగతిన ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇప్పటి వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు వేర్వేరుగా ఉన్నట్టుగా కాకుండా ఇక ముందు నిర్మించే భవనాలు ఒక చోట ఉండే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఎస్సీ, బిసి, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలు ఇంటిగ్రేటేడ్ గా ఒకే చోట నిర్మాణం చేయడం వల్ల స్థల సమస్యను అధిగమించొచ్చని సూచించారు. అదే విధంగా కామన్‌గా అందేటి సౌకర్యాల వల్ల కూడ కొంత అదనపు ప్రయోజనం కల్గుతుందన్నారు. అన్ని సామాజిక వర్గాల విద్యార్థులు ఒకే చోట ఉండటం వల్ల విద్యార్థుల్లో సోదర భావాన్ని పెంపొందించడం వల్ల కుల రహిత సమాజానికి బాటలు వేసిన వారమవుతామన్నారు. అలాగే మిని ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ది చేయడానికి బాగుంటుందని వివరించారు. ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం కోసం మధిర నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. ఎస్సీ, బిసి, మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను చింతకాని మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియం సమీపంలో ఉన్న 10 ఎకరాల స్థలంలో నిర్మాణం చేయనున్నట్టు చెప్పారు. ఎస్సీ, బిసి, మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఎర్రుపాలెం మండల పరిధిలో నిర్మాణం చేయడానికి స్థల ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విధంగా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం జరుగడానికి కావాల్సిన స్థల ఎంపికను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం త్వరగా జరుగడానికి వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ప్లానింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అబ్దుల్ నదీం ను ఆదేశించారు. అనంతరం బెంగళూర్‌కు చెందిన ఆర్కిటెక్ ప్రతినిధులు దేశంలో వివిధ ప్రాంతాల్లో వారు చేపట్టిన ఇంటర్ నేషనల్ మోడల్ పాఠశాలలకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజేటేంషన్‌ను విద్యాశాఖ అధికారుల సమక్ష్యంలో డిప్యూటి సీఎం తిలకించారు. అన్ని హంగులతో అత్యుత్తమ ప్రమాణాలతో 100 రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణాలు ఒకే మోడల్ గా చేపట్టాడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు.

## నియోజకవర్గాల వారీగా నాలేడ్జ్ కేంద్రాల ఏర్పాటు

ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్దమయ్యే నిరుద్యోగులకు కోచింగ్ సౌకర్యం కోసం నాలేడ్జ్ కేంద్రాలను నియోజకవర్గ కేంద్రాల వారీగా ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటి సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాల నోటిఫికేషన్లకు జాబ్ క్యాలెండర్ ప్రకటించనున్న నేపథ్యంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన నిరుద్యోగులకు ఆర్థిక వెసలుబాటు కల్పించడానికి ఈకేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. జ్యోతి భా పూలే ప్రజాభవన్ క్షేత్రంగా నియోజకవర్గాల్లోని నాలేడ్జ్ సెంటర్లకు వచ్చే నిరుద్యోగులకు నేరుగా ఆన్‌లైన్ ద్వారా కోచింగ్ ఇప్పించే ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ లక్ష్యం సఫలికృతం కావాడానికి కావాల్సిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను అదేశించారు.

# ఆసుపత్రుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశం

తెలంగాణవీణ, హైదరాబాద్ : రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి C. దామోదర రాజనర్సింహ హైదరాబాదులోని డా. బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వరంగల్ లో 2100 బెడ్స్ సామర్థ్యంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైదరాబాద్ లోని అల్వాల్ లో నిర్మిస్తున్న 1200 బెడ్స్ సామర్థ్యం కలిగిన TIMS సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఎల్బీనగర్ లో నిర్మిస్తున్న 1000 బెడ్స్ సామర్థ్యం గల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సనత్ నగర్ లో నిర్మిస్తున్న 1000 బెడ్స్ సామర్థ్యం కలిగిన సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ల నిర్మాణ పనుల పురోగతి తో పాటు ఎర్రమంజిల్ లోని NIMS హాస్పిటల్ 2వేల బెడ్స్ సామర్థ్యం తో నిర్మిస్తున్న విస్తరణ పనుల పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రుల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న R&,B శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోగతిపై చర్చించారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆస్పత్రిలో నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే తక్షణం ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. వివిధ జిల్లాల నుండి హైదరాబాద్ నగరానికి మెరుగైన వైద్య సేవల కోసం వచ్చే రోగులకు అంధించే చికిత్సలపై టెక్నికల్ కమిటీని నియమించాలని ఆదేశించారు. టెక్నికల్ కమిటీ సూచించిన విధంగా ఆయా ఆస్పత్రులలో స్పెషాలిటీ సేవలను, చికిత్సలు అందించేలా చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా చోంగ్తు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ లు డా. వాణి, డా. శివరాం ప్రసాద్, వైద్య శాఖ ఉన్నతాధికారులు, R&B ENC గణపతి రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, కన్సల్టెంట్లు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 'చలో సెక్రటేరియట్'లో ఉద్రిక్తత : వైఎస్ షర్మిల అరెస్టు

**తెలంగాణవీణ, అమరావతి :** మెగా డీఎస్సీ ప్రకటించాలనే డిమాండ్‌తో ఏపీ కాంగ్రెస్ పిలుపునిచ్చిన 'చలో సెక్రటేరియట్' కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ర్యాలీగా సచివాలయానికి బయలుదేరారు. పలుచోట్ల పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో షర్మిల రోడ్డుపై బైఠాయించారు. అనంతరం అమరావతి కరకట్టపై భారీగా మోహరించిన పోలీసులు.. తొలుత కార్యకర్తలు, నాయకులను బలవంతంగా వాహనాల్లో తరలించారు. గిడుగు రుద్రరాజు, సుంకర పద్మశ్రీ తదితరులను అదుపులోకి తీసుకున్నారు. షర్మిల కారు దిగగానే చుట్టుముట్టి బలవంతంగా అరెస్టు చేసి పోలీసు వాహనం ఎక్కించారు. ఈ క్రమంలో కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. 'సీఎం డౌన్ డౌన్' అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. షర్మిలతో పాటు కార్యకర్తలు, నాయకులను దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

జగన్.. వైఎస్ఆర్ వారసుడినని ఎలా ప్రకటించుకుంటారు?

తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని సీఎం జగన్ మడత పెట్టేశారని షర్మిల ఆరోపించారు. 151 సెక్షన్ కింద సంతకాలు తీసుకొని మంగళగిరి పోలీస్ స్టేషన్ నుంచి ఆమెను పంపించేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిన జగన్ వైఎస్ఆర్ వారసుడినని ఎలా ప్రకటించుకుంటారని ప్రశ్నించారు. ప్రభుత్వ శాఖలలోని ఖాళీలను భర్తీ చేసేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మంగళగిరి ఎమ్మెల్యే తిరిగి సొంతగూటికి చేరుకోవడంపై శుక్రవారం స్పందిస్తానని చెప్పారు

# గొర్రెల పంపిణీ స్కాంలో నలుగురు అరెస్ట్

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** పశుసంవర్ధక శాఖ అధికారులను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు.. గొర్రెల పంపిణీలో 2.10 కోట్ల స్కాం. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవి, కామారెడి ఏరియా హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిత్య, రఘుపతి రెడ్డి, గణేష్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు.



# బ్యాంకర్లు నిర్దేశించిన విధంగా రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :** బ్యాంకర్లు నిర్దేశించిన విధంగా రుణ లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో రుణ లక్ష్యాల పురోగతిపై జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణ లక్ష్యాలను పూర్తిచేయాలని చెప్పారు. రుణ లక్ష్యాలకు సంబంధించిన వివరాలపై బ్యాంకర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోమొత్తం 5599.03 కోట్ల రుణ లక్ష్యం కాగా అందులో ఇప్పటివరకు 4175.83 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు అధికారులు ఆమెకు తెలిపారు. అందులో వ్యవసాయనికి 4309.54 కోట్లకు గాను 1923.91కోట్లు, స్మాల్ స్కేల్ పరిశ్రమలకు 426.55 కోట్లకు గాను 377.32కోట్లు, విద్యారంగానికి 202.80 కోట్లకు గాను 7.45 కోట్లు, గృహ నిర్మాణానికి 536.22 కోట్లకు గాను 12.26 కోట్లు, ఇతర మౌలిక వసతులకు 50.02 కోట్లకు గాను 91.65 మొత్తం ఇప్పటివరకు మంజూరు చేయబడిందని తెలిపారు. బ్యాంకర్లు వివిధ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ త్వరితగతిన లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లకు ఆదేశించారు.

ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి విద్యా చందన, ఎల్డిఎం రామిరెడ్డి, నాబార్డు డీడీఎం సుజిత్, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, బ్యాంకుల రీజనల్ మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పొలిటికల్ ప్రొఫెసర్ కోదండరాం తో మెడికల్ ప్రొఫెసర్ డాక్టర్ బరిగెల రమేశ్ భేటి



**తెలంగాణవీణ , వరంగల్ :** తెలంగాణ జాక్ చైర్మన్ కోదండరాంతో తెలంగాణ మెడికల్ జాక్ చైర్మన్ బరిగెల రమేష్ ఉద్యమం లో ముఖ్య ఘట్టాలను గుర్తు చేసుకున్న ఉద్యమ పోరు బిడ్డలు తెలంగాణ ఉద్యమాన్ని ముందు ఉండి నడిపించిన ఉద్యమ నాయకులు కోదండరాం రమేష్. గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో తెలంగాణ జాక్ చైర్మన్ కోదండరాం ని తెలంగాణ మెడికల్ జాక్ చైర్మన్ బరిగెల రమేష్ కలిసారు ఈ సందర్భంగా అలనాటి ఉద్యమంలో వైద్యులు నిర్వహించిన పాత్రను గుర్తు చేసుకున్నారు తనకు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గా అవకాశం కల్పించాలని మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ బరిగెల రమేష్ కోరగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో గత ప్రభుత్వం ఉద్యమకారులని పట్టించుకోలేదని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకి సముచిత న్యాయం చేస్తూ గౌరవిస్తుందని నమ్మకం విశ్వసం ఉన్నాయని అందులో భాగంగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గా రమేష్ కి అవకాశం వస్తుందని ప్రొఫెసర్ కోదండరాం ఆశాభావం వ్యక్తం చేసారు అవకాశం ఇస్తే ఉద్యమ కారులందరిన్ని ఏకం చేసి భారీ మెజారిటీతో గెలుస్తానని డాక్టర్ బరిగెల రమేష్ ధీమా వ్యక్తం చేసారు

## ఛత్రినాక ఎసిపిగా పదవి బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ ను మర్యాద పూర్వకంగా కలసి సత్కరించిన నగర బిజెపి నాయకుడు అంబాదినేష్




# నాగారం మున్సిపల్ ఛైర్మన్ పై తొలగిన అవిశ్వాసం ...




**తెలంగాణవీణ ,కీసర :** నాగారం మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌పై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం తొలగిపోయింది. ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌పై 14మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు . కౌన్సిలర్ల అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన నేపథ్యంలో కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి గురువారం నాగారం మున్సిపల్ కార్యాలయంలో ప్రవేశపెట్టియిన అవిశ్వాస తీర్మాణానికి సభ్యులు ఎవరు హాజరు కాలేదు. మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసినా వాయిదా పడింది. దీంతో సభ్యుల గౌర్హాజరును పరిగణలోకి తీసుకొని ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్‌పై అవిశ్వాసం విగిపోయిందని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ప్రకటించారు. అవిశ్వాసంపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేందర్ కుమార్, కీసర సీఐ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి , మున్సిపల్ మేనేజర్ కే చంద్రశేఖర్, ఎస్సై నాగరాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ బాలోత్సవ్ ను జయప్రదం చేయండి

## జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారికి మద్దెల ఆహ్వానం



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :** ఈనెల 26 27 28 తేదీలలో కొత్తగూడెంలో అభ్యుదయ కళాసేవా సమితి ఆధ్వర్యంలో కోర్టు ప్రక్కనగల సింగరేణి సి ఈ ఆర్ క్లబ్ వేదికగా నిర్వహించనున్న తెలంగాణ బాలోత్సవ్ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరుకావాలని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ బృందం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారిని ఆహ్వానిస్తూ గురువారం బాలోత్సవ్ బ్రోచర్లను వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కంచర్ల జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే పిల్లలకు వారిలోని అంతర్గత సామర్థ్యాలను వెలికితీయడానికి వారిలోని క్రియాశీలతను పెంపొందించడానికి ఇలాంటి మెగా బాలోత్సవ్ వేదికలు ఎంతో అవసరమని అన్నారు. 2014 సంవత్సరం నుండి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నిర్విరామంగా విజయవంతంగా కొనసాగిస్తున్న ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ వారి మిత్రబృందం ఎంతో అభినందనీయులని వారికి ప్రతి ఒక్కరూ చేయూతనిచ్చి సహకరించాలని విద్యార్థిని విద్యార్థులు ఈ బాలోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ వారి సంఘ సభ్యులు జడ్పీ చైర్మన్ కంచర్లని డిఈఓ వెంకటేశ్వర చారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు కార్యక్రమ కన్వీనర్ రిటైర్డ్ సింగరేణి జిఎం అందెల ఆనందరావు కార్యక్రమ ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్ కార్యక్రమ ఉపాధ్యక్షులు సినీ నటులు చిత్రపురి సొసైటీ సెక్రటరీ తాండూర్ ధనరాజ్ కార్యక్రమ ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్ బి.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడికి నిరసన




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ఆంధ్రాలో మీడియాపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో అమరవీరుల స్తూపం వద్ద జర్నలిస్టుల నిరసన ప్రదర్శన చేసి మీడియాపై దాడికి దిగిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర ఈశ్వర్, సత్యానంద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, లక్ష్మణ్, వెలుగు రాజేందర్, ఆదాబ్ శ్రీనివాస్, గుణ సురేష్, దశరథ రజువా, సామ్సన్ రాజు, కొండ జంపన్న, ఏర్పుల కరుణాకర్, శ్రీనివాస్, కోట రాజా, సల్ల వెంకట్ సామాజిక వాదులు మద్దెల శివకుమార్, నవతన్, అల్లి శంకర్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత పౌరులను తీర్చిదిద్దే స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమానికి సింగరేణి సంపూర్ణ సహకారం


## - సింగరేణి జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భావి భారత పౌరులను తీర్చిదిద్దే స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమానికి సింగరేణి సంపూర్ణ సహకారం అందిస్తుందని సింగరేణి జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య అన్నారు. స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బేడెన్ పవల్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం "వరల్డ్ థింకింగ్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే.బసవయ్య హాజరై భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సర్వ సమ్మత ప్రార్థన నిర్వహించి బేడెన్ పవల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బేడెన్ పవల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 22వ తేదీన "వరల్డ్ థింకింగ్ డే" కార్యక్రమాన్ని సింగరేణి సంస్థ వ్యాప్తముగా అన్ని ఏరియాలలో ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు స్కౌట్స్ విధ్యార్థులకు దేశ భక్తి నాయకత్వ లక్షణాలు విపత్తుల సమయంలో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధముగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహద పడుతుందని అందుకే యువతను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. కులమతాలకు అతీతంగా సహజీవనాన్ని అలవరిచేదే స్కౌట్స్ అండ్ గైడ్స్ అని మనకు వచ్చే మంచి ఆలోచనలను ఆచరణలో పెట్టినప్పుడే మానవజన్మకు సార్థకత లభిస్తుందని, ఈ ప్రపంచ ఆలోచనా దినోత్సవం రోజున స్కౌట్స్-గైడ్స్ ఈ దిశగా ప్రతిన బూనాలని అన్నారు. అదే విధముగా సమాజహిత కార్యక్రమాల నిర్వహణలో భాగంగా సింగరేణి రోవర్లు ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారని అన్నారు. అనంతరం "ప్రపంచ శాంతి"ని కాంక్షిస్తూ చిల్డ్రన్స్ పార్క్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ బసవయ్యతో జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన "అడ్వెంచర్ యాక్టివిటీస్" (సాహసోపేత కృత్యాలు), మంకీ క్రోల్, ఫీడింగ్ బాల్స్, రోప్ క్లైంబింగ్స్, టైర్ జంపింగ్ లలో స్కౌట్స్, గైడ్స్, కబ్స్, బుల్ బుల్స్ , రోవర్స్-రేంజర్స్, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ కే.బసవయ్యతో పాటు డిస్ట్రిక్ట్ కమీషనర్(గైడ్స్) అండ్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ సిహెచ్.శారద, డివైపిఎం అండ్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ బి.సుశీల్ కుమార్, యూనిట్ లీడర్లు, సింగరేణి ఎయిడెడ్ పాఠశాల, కొత్తగూడెం, మాస్టర్ ఈకే విద్యాలయం, శ్రీ శారదా విద్యాలయం, సెంట్ విన్సెంట్, ఇందిరా నగర్ కాలనీ ఎంపిపిఎస్ పాఠశాల, సింగరేణి మహిళా జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల, గవర్నమెంట్ ఐటిఐ కళాశాలల చెందిన దాదాపు 200 మంది స్కౌట్స్ స్టూడెంట్స్ , వారి స్కౌట్ మాస్టర్స్, రోవర్ స్కౌట్ లీడర్స్ రోవర్సు విద్యార్థులు పాల్గొన్నారు.





# షాప్స్ టెండర్ లలో అవకతవకల పై ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన అధికారులు



**తెలంగాణవీణ, హైదరాబాద్ :** గోశామహల్ నియోజకవర్గంలో జిహెచ్ఎంసి కు సంబంధించిన షాప్స్ టెండర్ లలో అవకతవకలు జరుగుతున్నాయని గోశామహల్ బిఆర్ఎస్ నాయకుడు ఎమ్ ఆనంద్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కోఠి కామత్ హోటల్ పక్కన , పుత్లీభౌలి , గౌలిగూడా సీబీఎస్ వద్ద మరియు అబిడ్స్ జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద ఉన్న షాపులకు గత కొన్నేళ్లుగా టెండర్లు వేయకుండా , పాత వారికే కట్టబెడుతున్నారని అన్నారు. ఇందులో ఎస్టేట్ ఆఫీసర్ బాషా , అసిస్టెంట్ స్టేట్ ఆఫీసర్ వినోద్ లు షాపు యజమానులతో కుమ్మకై , వారికే టెండర్లు వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ అంశంపై జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. కోఠి లోని కామత్ హోటల్ పక్కన 12 జిహెచ్ఎంసి షాపులు ఉన్నాయని... గత ఏడాదిన్నర గా ఏస్టేట్ ఆఫీసర్ బాషా , జిహెచ్ఎంసి సర్కిల్ 14లో అసిస్టెంట్ స్టేట్ ఆఫీసర్ వినోద్ లు కలిసి గోశామహల్ నియోజకవర్గంలో జిహెచ్ఎంసి షాప్ లను ఇల్లిగల్ గా పాత వ్యక్తులకు ఇస్తూ , స్కామ్ లకు పాల్పడుతున్నారని ఆనంద్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఒకొక్క షాపుకు ఐదారు టెండర్లు వేయాలని... కానీ టెండర్ల సమాచారం ఎవ్వరికి ఇవ్వకుండా పాత వారికే కొంత ఎక్కువ అమౌంట్ తో టెండర్లు వెయిస్తూ , వారికే షాపులు వచ్చేలా అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. కొన్నేళ్లుగా ఒకే వ్యక్తి ఆ షాపులను నడుపుతున్నారని... టెండర్ లలో కూడా పారదర్శకంగా జరగడం లేదన్నారు. వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. గౌలిగూడా సీబీఎస్ దగ్గర మమత దర్శిన పక్కన కొన్ని షాపులు 40 ఏళ్లుగా ఒక్కరికే వస్తున్నాయని... అబిడ్స్ జిహెచ్ఎంసి కాంప్లెక్స్ లో కొన్ని షాపులు కూడా ఖాళీగా ఉన్నాయని... కొంతమంది లక్షల్లో బకాయిలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పుత్లీభౌలి లో కూడా ఇలానే జరుగుతుందన్నారు. అధికారులు మామూళ్లు తీసుకుంటూ , ఈ అక్రమ దందాలను నడుపుతున్నారన్నారు. నియోజకవర్గంలో కొన్ని మార్కెట్ షాపులకు టెండర్లు నిర్వహించకుండా... ప్రభుత్వానికి లక్షల రూపాయలు నష్టం కలగజేస్తున్నారని తెలిపారు. అవినీతి అధికారులపై ఏసీబీకు ఫిర్యాదు చేస్తానని... కామత్ హోటల్ పక్కన ఉన్న షాపులకు టెండర్లను రద్దు చేసి , పారదర్శకంగా టెండర్లు నిర్వహించాలని కోరారు. లేనిపక్షంలో వారం రోజుల్లో వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిహెచ్ఎంసి కార్యాలయం ముట్టడిస్తామని ఆనంద్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# ఐదేళ్ల లోపు పిల్లల కోసం 'బ్లూ ఆధార్'

**తెలంగాణ వీణ , జనరల్ :** భారత దేశ పౌరులందరికీ కామన్ గుర్తింపు కార్డు ఆధార్.. ప్రస్తుతం ప్రతీ పనికీ ఆధార్ తప్పనిసరిగా మారింది. బ్యాంకు ఖాతా నుంచి మొదలుకొని ప్రభుత్వ పథకాలకు దీనినే ప్రామాణికంగా గుర్తిస్తున్నారు. చట్ట ప్రకారం కూడా ప్రతీ పౌరుడు.. రోజుల పసికందు నుంచి పండు ముసలి వరకు అందరూ ఆధార్ కార్డు తీసుకోవాల్సిందే. ఐదేళ్ల లోపు చిన్నారులకు కేంద్ర ప్రభుత్వం బ్లూ ఆధార్ (బాల ఆధార్) కార్డును అందజేస్తోంది. పిల్లలకు జారీ చేసే ఈ కార్డులో అక్షరాలను నీలి రంగులో ప్రింట్ చేయడం వల్ల దీనిని బ్లూ ఆధార్ అంటున్నారు. తల్లిదండ్రుల ఆధార్ తో అనుసంధానించి ఈ బ్లూ ఆధార్ కార్డును జారీ చేస్తారు. తాత్కాలికంగా(ఐదేళ్ల వ్యాలిడిటీతో) జారీ చేసే ఈ కార్డుకు బయోమెట్రిక్ అవసరంలేదు. పిల్లలకు ఐదేళ్లు నిండిన తర్వాత బయోమెట్రిక్ అప్ డేట్ చేయాల్సి ఉంటుంది. చిన్నారులను నర్సరీలో చేర్చాలన్నా.. రైల్వే, విమాన టికెట్ బుకింగ్ లో ఈ ఆధార్ తప్పనిసరి.




**బ్లూ ఆధార్ కోసం ఇలా దరఖాస్తు చేసుకోవాలి..**

**ఆధార్ అధికారిక వెబ్ సైట్ లోకి లాగిన్ అయి మై ఆధార్ లో అపాయింట్ మెంట్ బుక్ చేసుకోవాలి.**
**చైల్డ్ ఆధార్ లోకి వెళ్లి న్యూ ఆధార్ పై క్లిక్ చేయాలి.**
**మొబైల్ నంబర్, వన్ టైమ్ పాస్ వర్డ్ తో కన్ఫార్మ్ చేసుకోవాలి.**
**ఐదేళ్ల లోపు చిన్నారి పేరు, పేరెంట్స్ వివరాలు, డేటాఫ్ బర్త్, తల్లిదండ్రుల చిరునామా నమోదు చేయాలి.**
**దగ్గర్లోని ఆధార్ సేవా కేంద్రంలో అపాయింట్ మెంట్ తీసుకోవాలి. నిర్ణీత సమయానికి ఆ సేవా కేంద్రానికి వెళ్లి బ్లూ ఆధార్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి. చిన్నారుల డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, మీ ఆధార్ కార్డును వెంట తీసుకెళ్లడం మర్చిపోవద్దు. వారం పది రోజుల్లో మీ పిల్లల బ్లూ ఆధార్ కార్డు పోస్టులో మీ ఇంటికి చేరుతుంది.**
**చిన్నారులకు ఐదేళ్లు నిండాక బయోమెట్రిక్ అప్ డేట్ చేయాల్సి ఉంటుంది.**

# దానిమ్మ జ్యూస్‌తో గుండెపోటుకు చెక్



**తెలంగాణ వీణ , జనరల్ :** దానిమ్మ పండు గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. ఏ సీజన్‌లో అయినా పుష్కలంగా దానిమ్మ పండ్లు దొరుకుతాయి. ఇందులో ఉండే పోషకాలు అన్నీ ఇన్నీ కావు. సరిగ్గా వాడితే దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా అడ్డుకోవడమే కాకుండా వచ్చిన జబ్బులను తగ్గించడంలో కూడా దానిమ్మ సమర్థవంతగా పని చేస్తుందంటున్నారు నిపుణులు. దానిమ్మ జ్యూస్‌లో రెడ్ వైన్ లేదా గ్రీన్ టీ కంటే మూడురెట్లు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా దానిమ్మలో పాలీ ఫెనాల్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు.. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయ పడతాయి. అలాగే ధమనుల్లో బ్లాక్స్‌ను నిరోధిస్తుంది. ప్రతి రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల రక్త పోటు వచ్చే అవకాశాలు కూడా తగ్గుతాయట. బీపీని నియంత్రించడంలో ఈ జ్యూస్ బాగా సహాయ పడుతుందని నిపుణులు అంటున్నారు. ఇటీవల జరిగిన అధ్యయనాల్లో ప్రతి రోజూ దానిమ్మ రసం తాగితే గుండె పోటు వచ్చే ప్రమాదం చాలావరకూ తగ్గుతుందని తేలింది. అంతేకాదు, దానిమ్మ జ్యూస్ క్యాన్సర్ కణాలు అభివృద్ధి కాకుండా అడ్డుకుంటుంది. శరీరంలో ఉండే ట్యాక్సీన్లను, వ్యర్థాలు, మలినాలను బయటకు పంపేందుకు సహాయ పడుతుంది.

# ఈ ఫ్రూట్ తింటే.. అసలు క్యాన్సర్ రాదు!



**తెలంగాణ వీణ , జనరల్ :** మనిషిని ఆరోగ్యంగా, అందంగా ఉంచడంలో పండ్లు చాలా సహాయ పడతాయి. అనారోగ్యం నుంచి కోలుకోవాలన్నా.. అనారోగ్య సమస్యలు దరి చేరకుండా ఉండాలన్నా పండ్లు చాలా బెటర్. ప్రతి రోజూ పండ్లు తినడం వల్ల ఆరోగ్యంతో పాటు మంచి అందం, బాడీ స్ట్రక్చర్ కూడా మీ సొంతం అవుతుంది. పండ్లు తినడం వల్ల ముఖ్యంగా శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీంతో వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. ఇలా ఆరోగ్యాన్ని పెంచే పండ్లలో డ్రాగన్ ఫ్రూట్ కూడా ఒకటి. ఈ పండ్లు ఒకప్పుడు లోకల్‌గా దొరికేవి కాదు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవారు. ఎంతో ఖరీదు కూడా. కానీ ఇప్పుడు ఈ పండ్లు మార్కెట్లో ఎక్కడ పడితే అక్కడ లభిస్తున్నాయి. ఈ పండు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే పోషకాలు:**
విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ ఇ, ప్రోటీన్, కేలరీలు ఐరన్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, మెగ్నీషియం, క్యాల్షియం ఉంటాయి.

**క్యాన్సర్ రాకుండా చేస్తుంది:**
డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ప్రాణాంతకరమైన వ్యాధి అయిన క్యాన్సర్ రాకుండా చేస్తుంది. శరీరంలో పెరిగే క్యాన్సర్ కణాలతో పోరాడి.. వాటిని నశించేలా చేస్తుంది. అంతే కాకుండా క్యానర్ ఉన్న వారు ఈ ఫ్రూట్ తినడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

**డయాబెటీస్ కంట్రల్:**
డయాబెటీస్ ఉన్న వారు ఈ ఫ్రూట్‌ని ఆలోచించకుండా తినవచ్చని నిపుణులు అంటున్నారు. ఇది ఎంతో మేలు చేస్తుంది. ఈ పండు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఎప్పుడూ అదుపులో ఉంటాయి.

**రోగ నిరోధక శక్తి:**
ఈ పండులో అనేక పోషకాలు ఉండటం వల్ల.. శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది బాగా పెరుగుతుంది. దీని వల్ల వైరస్‌లు, బ్యాక్టీరియాతో పోరాడే శక్తి శరీరానికి లభిస్తుంది. ఫ్రీ రాడికల్స్‌ను కూడా నశింప చేస్తుంది. సీజనల్ వ్యాధులు దరి చేరకుండా చేస్తుంది. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులు ఎటాక్ చేయకుండా రక్షణగా ఉంటుంది ఈ డ్రాగన్ ఫ్రూట్.


**అందం మెరుగు పడుతుంది:**
డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల అందం కూడా పెరుగుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా చేస్తుంది. చర్మంపై ముడతలు, మచ్చలు లేకుండా కాంతి వంతంగా తయారు చేస్తుంది. జుట్టు రాలకుండా.. బలంగా ఉండేలా చేస్తుంది. బరువు తగ్గాలి అనుకునే వారు కూడా డ్రాగన్ ఫ్రూట్ తినవచ్చు.

# రెడ్‌లైట్ థెరపీతో మధుమేహానికి అడ్డుకట్ట




**తెలంగాణ వీణ , జనరల్ :** చిన్నాపెద్దా తేడా లేకుండా అందరినీ పట్టిపీడిస్తున్న మధుమేహానికి 'రెడ్‌లైట్ థెరపీ'(ఎరుపు రంగు కాంతి)తో అడ్డుకట్ట వేయొచ్చని తాజా అధ్యయనం ఒకటి నిరూపించింది. భోజనం తర్వాత మన శరీరంపై 15 నుంచి 45 నిమిషాలపాటు ఎరుపురంగు కాంతి పడేటట్టు చేయడం ద్వారా మధుమేహానికి అడ్డుకట్ట వేయొచ్చని లండన్ యూనివర్సిటీ పరిశోధకులు తేల్చారు. 'బయోఫోటోనిక్స్' జర్నల్‌లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి.రెడ్ లైట్ థెరపీ ద్వారా మైటోకాండ్రియాలో 670 నానోమీటర్ల ఉత్తేజిత శక్తి (స్టిమ్యులేటెడ్ ఎనర్జీ)ని ఉత్పత్తి చేయగలిగితే అది గ్లూకోజ్ వినియోగానికి దారితీస్తుందని తేలింది. మరీ ముఖ్యంగా గ్లూకోజ్ తీసుకున్న తర్వాత 27.7 శాతం గ్లూకోజ్ స్థాయిలు తగ్గినట్టు కనుగొన్నారు. గరిష్ఠంగా గ్లూకోజ్ పెరుగుదలను 7.5 శాతం తగ్గించింది. శరీరంపై ఎరుపురంగు కాంతి పడగానే జీవకణంలోని మైటోకాండ్రియా ఉత్తేజితమై వెంటనే శక్తిని విడుదల చేయడం మొదలుపెడుతుందని పరిశోధనకు నేతృత్వం వహించిన డాక్టర్ మైఖేల్ పానర్ పేర్కొన్నారు. భోజనం తర్వాత గ్లూకోజ్ స్థాయిలు అమాంతం పెరగకుండా ఇది అడ్డుకుంటుందని వివరించారు. ఎల్‌ఈడీ లైట్లలో నీలిరంగు (బ్లూ లైట్) కాంతి ఆరోగ్యానికి హాని చేస్తుందని, నీలంరంగు కాంతికి శరీరం ఎక్కువసేపు గురికావడం వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు డిస్ రెగ్యులేషన్‌కు గురవుతాయని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఎల్‌ఈడీ లైట్ల వినియోగం పెరగడంతో ఈ ముప్పును గుర్తించాలని సూచించారు.

# ఐఫోన్ పోతే ఆపిల్ బాధ్యత వహించదు: సుప్రీంకోర్టు



**తెలంగాణ వీణ , జనరల్ :** ఐఫోన్ విషయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ వ్యక్తికి చెందిన ఐఫోన్ పోతే దాన్ని ఎక్కడుందో వెతికిపట్టుకునే బాధ్యత ఆపిల్ ది కాదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఐఫోన్ పోగొట్టుకున్నవారే బాధ్యత వహించాలని ఓ కేసులో తీర్పు ఇచ్చింది. ఒడిశాకు చెందిన ఓ వ్యక్తి కొన్నాళ్ల కిందట ఐఫోన్ కొనుగోలు చేశాడు. ఫోన్ కొనే సమయంలోనే థెఫ్ట్ ఇన్సూరెన్స్ కూడా తీసుకున్నారు. అయితే, అతడి ఐఫోన్ పోవడంతో పోలీసులకు, ఆపిల్ సంస్థకు ఫిర్యాదు చేశాడు. ఐఎంఈఐ నెంబరు ఆధారంగా ఆపిల్ తన ఫోన్ ను వెతికి పట్టుకుంటుందని ఆ వ్యక్తి ఆశించాడు. కానీ, ఆపిల్ ఆ పని తనది కాదని ఐఫోన్ జాడ తెలుసుకునేందుకు నిరాకరించింది. దాంతో అతడు జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించాడు. ఫోరం ఆ ఫోన్ ను వెతికే బాధ్యత ఆపిల్ దేనని పేర్కొంది. దీనిపై ఆపిల్ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు... ఐఫోన్ పోగొట్టుకున్నవారే బాధ్యత వహించాలని, పోయిన ఫోన్ కు ఆపిల్ సంస్థ బాధ్యత వహించదని తన తీర్పులో వెల్లడించింది. చోరీకి గురైన ఫోన్లను వెతికిపట్టుకోవాలని ఆయా మొబైల్ తయారీ సంస్థలను కోరడం సరైనది కాదని, అందుకు వాటిని బాధ్యులుగా చేయలేమని అభిప్రాయపడింది.

# వాట్సప్ యూజర్లకు అందుబాటులోకి వచ్చిన కొత్త ఆప్షన్లు




**తెలంగాణ వీణ , జనరల్** : యూజర్లకు ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను పరిచయం చేసే ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సప్ తాజాగా మరికొన్ని ఆప్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. యూజర్ల ప్రైవసీని మరింత మెరుగుపరుస్తూ కొత్త టెక్స్ట్ ఫార్మాటింగ్ ఆప్షన్లను రూపొందించింది. వాట్సప్ యూజర్లు తాము పంపించే టెక్స్ట్‌కి బుల్లెట్ పాయింట్లు, బ్లాక్ కోట్‌లు, ఇన్‌లైన్ కోడ్‌ల కోసం షార్ట్ కట్ మార్గాలను ఉపయోగించుకోవచ్చు. ఈ నూతన ఫార్మాటింగ్ ఆప్షన్ల ద్వారా యూజర్లు తమ సందేశాన్ని స్పష్టంగా తెలియజేయడంతో పాటు మెసేజులను సులభంగా క్రియేట్ చేసుకోవచ్చని వాట్సప్ పేర్కొంది.

యూజర్లు తమ మెసేజ్‌కి బుల్లెట్ పాయింట్లు ఇవ్వాలనుకుంటే మెసేజ్‌కు ముందు డ్యాష్ సింబల్ (–) టైప్ చేసి స్పేస్ ఇస్తే సరిపోతుంది. ఆటోమేటిక్‌గా యూజర్ల సందేశానికి బుల్లెట్ పాయింట్ వచ్చేస్తుంది.
ఇక మెసేజ్‌ని హైలైట్ చేయాలనుకుంటే 'గ్రేటర్ దేన్' (>) సింబల్‌ని ఉపయోగించాల్సి ఉంటుంది. టెక్స్ట్‌కు ముందు > సింబల్ టైప్ చేసి స్పేస్ ఇస్తే ఎంచుకున్న టెక్స్ట్ హైలైట్ అవుతుంది.
మరోవైపు యూజర్లు ఇకపై బ్యాక్‌టిక్‌లతో (`) తమ సందేశాన్ని ఇన్‌లైన్ కోడ్‌గా ఫార్మాట్ చేయవచ్చని వివరించింది.

ఈ కొత్త ఆప్షన్లు వినియోగదారుల చాటింగ్ ఎక్స్‌పీరియన్స్ మరింత మెరుగుపరచనున్నాయని వాట్సప్ ఆశాభావం వ్యక్తం చేసింది. డెస్క్‌టాప్, ఆండ్రాయిడ్, ఐవోఎస్, వాట్సప్ వెబ్ వెర్షన్‌తో పాటు వివిధ ప్లాట్‌ఫారమ్‌లపై ఈ ఫీచర్లను ఉపయోగించుకోవచ్చునని వెల్లడించింది. టెక్స్ట్ ఫార్మాట్‌లో ఈ కొత్త ఆప్షన్లు మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. కాగా ఇటీవలే వాట్సప్ ఒక కొత్త ఫీచర్‌ను పరిచయం చేసింది. నకిలీ సమాచారానికి అట్టుకట్ట వేయడమే లక్ష్యంగా దీనిని పరిచయం చేసింది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఫేక్ వార్తల వ్యాప్తిని అరికట్టడానికి కొత్త హెల్ప్‌లైన్‌ను షురూ చేసింది. సమాచారాన్ని ధృవీకరించుకోవడానికి ఇది ఉపయోగపడనుందని వెల్లడించింది.





## యూట్యూబ్‌లో బెల్లంకొండ శ్రీనివాస్ వరల్డ్ రికార్డ్



**తెలంగాణ వీణ , సినిమా :** అల్లుడు శీను చిత్రం నుంచి బెల్లంకొండ శ్రీనివాస్ చిత్రాలన్నీ ఒకే ఫార్మాట్‌లో ఉంటాయి. మాస్ హీరో అనిపించుకోవాలని ఎప్పుడూ యాక్షన్ ప్రధాన చిత్రాలే చేస్తూ వచ్చాడు. మధ్యలో కాస్త ట్రాక్ మార్చి రాక్షసుడు అనే రీమేక్‌తో వచ్చాడు. ఈ చిత్రం ఒక్కటే అతని కెరీర్‌లో కాస్త హిట్‌గా చెప్పుకోవచ్చు. మిగతా అన్నీ కూడా థియేటర్లో నష్టాలను తెచ్చి పెట్టాయని ట్రేడ్ లెక్కలు చెబుతుంటాయి. అయితే బెల్లంకొండ శ్రీను చిత్రాలకు నార్త్ బెల్ట్‌లో ఎక్కువగా క్రేజ్ ఉంటుంది.బెల్లంకొండ శ్రీనివాస్ చిత్రాలను హిందీలో డబ్ చేసి వదిలితే.. రికార్డులు క్రియేట్ అవుతుంటాయి. అలా యూట్యూబ్‌లో ఇప్పటికే జయ జానకీ నాయకా, సీత, కవచం వంటి చిత్రాలు రికార్డులను క్రియేట్ చేశాయి. వంద మిలియన్ల వ్యూస్‌ను దక్కించుకోవడానికే నానా తంటాలు పడుతుంటారు. కానీ బెల్లంకొండ శ్రీను మాత్రం వందల కొద్ది మిలియన్ల వ్యూస్‌ను దక్కించుకుంటాడు. జయ జానకీ నాయక, కవచం వంటి చిత్రాలు వరల్డ్ రికార్డులను క్రియేట్ చేశాయి.యూట్యూబ్‌లో ఏ హీరోకి, ఏ సినిమాకు దక్కని వరల్డ్ రికార్డును క్రియేట్ చేశాడు. 800 మిలియన్ల వ్యూస్‌ను కొల్లగొట్టిన సినిమా గానీ, హీరోగానీ ఎవ్వరూ లేరు. ఇలా బెల్లంకొండ శ్రీను చిత్రాలకు హిందీలో మాత్రం ఫుల్ క్రేజ్ ఏర్పడింది. ఇలా నార్త్‌లో మంచి క్రేజ్ ఉందనే ఉద్దేశంలోనే ప్రభాస్ ఛత్రపతిని రీమేక్ చేశారు. వివి వినాయక్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాలీవుడ్‌లో ఘోర పరాజయాన్ని చవి చూసింది. అసలు సినిమా వచ్చిన సంగతి పోయిన సంగతి కూడా ఎవ్వరికీ తెలియదు. అలా నార్త్‌లో తనకు క్రేజ్ ఉందని భావించి ఇలా ఓ యాక్షన్ మూవీ రీమేక్‌తో హిందీలోకి వెళ్లాడు. కానీ చేతులు కాల్చుకున్నట్టు అయింది. మరి బెల్లంకొండ ఇప్పుడు తెలుగులోనూ ఫాంలో లేడు. రాక్షసుడు తరువాత మరో హిట్ కొట్టలేకపోయాడు. సరైన కథ పడితే.. తన సత్తాను చాటుకోగల నటుడే. మంచి యాక్షన్స్, డ్యాన్సులు చేసే ఇతగాడికి మంచి స్క్రిప్ట్ ఎప్పుడు దొరుకుతుందో చూడాలి.

## మహేష్ బాబుకు కండీషన్ పెట్టిన రాజమౌళి



**తెలంగాణ వీణ , సినిమా :** సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మహేష్ బాబు సినిమా వస్తుందంటే చాలు ఫ్యాన్స్ కు పండగే.. మహేష్ బాబు బయట కనిపించడం చాలా రేర్. అయితే మహేష్ బాబు ఇక నుంచి పబ్లిక్‌గా కనిపించడం కష్టమే అని తెలుస్తోంది. మహేష్ బాబు ఎలాంటి ఈవెంట్స్ కు కానీ, మూవీ ఫంక్షన్స్ కు హాజరుకాకూడదని ఆదేశాలు జారీ చేశారు. మహేష్ బాబును ఆదేశించింది ఎవరో కాదు స్టార్ డైరెక్టర్ రాజమౌళి. ఇప్పుడు ఇదే న్యూస్ టాలీవుడ్ లో చక్కర్లు కొడుతుంది. ఇకపై మహేష్ బాబు పబ్లిక్‌గా కనిపించకూడదని ఎస్ఎస్ రాజమౌళి చెప్పినట్లు టాక్ వినిపిస్తుంది. అయితే మహేష్ బాబుకు రాజమౌళి ఎందుకు ఆ కండిషన్ పెట్టారో తెలుసా.?మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్స్ లో సినిమా రాబోతున్న విషయం తెలిసిందే.. ఈ సినిమా కోసం మహేష్ బాబు అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా పాత్ర కోసం మహేష్ బాబు గెటప్ మార్చనున్నారు. అలాగే బాడీ బిల్డింగ్ కూడా చేయబోతున్నాడు. ఆయన కొత్త గెటప్ ఎలా ఉంటుందో జనాలకు తెలియకూడదు. అందుకే మహేష్ బాబు పబ్లిక్‌గా కనిపించవద్దని రాజమౌళి రూల్ పెట్టారని టాక్.మిగతా దర్శకులతో పోలిస్తే రాజమౌళి వర్క్ స్టైల్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. జక్కన్న సినిమాలు తీయడానికి చాలా సమయం తీసుకుంటాడు. అందుకు తగ్గట్టుగానే హీరోల లుక్స్ ను కూడా మార్చేస్తుంటారు ఇప్పుడు మహేష్ బాబు లుక్ ను కూడా మారుస్తున్నారట దర్శకుడు రాజమౌళి. అందుకు తగ్గట్టుగానే మహేష్ బాబు విదేశాలకు వెళ్లి మరీ శిక్షణ పొందుతున్నాడు. మహేష్ బాబు నటించిన 'గుంటూరు ఖరం' సినిమా హిట్ అయినా కూడా అది మహేష్ బాబు అభిమానులకు ఆశించిన స్థాయిలో కిక్ ఇవ్వలేకపోయింది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మూవీగా నిలవనుంది. రాజమౌళి

## మెగాస్టార్ ఓల్డ్ మూవీ స్టైల్ లోనే విశ్వంభర సినిమా కూడా ఉంటుందా.?



**తెలంగాణ వీణ , సినిమా :** మెగాస్టార్ చిరంజీవి నుంచి ఓ భారీ హిట్ కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. ఆ మధ్య వచ్చిన వాల్తేరు వాల్తేరు వీరయ్య సినిమాతో హిట్ అందుకున్నా అది అమ్మగా ఫ్యాన్స్ కు సరిపోలేదు. చిన్న చిన్న హీరోలు భారీ హిట్స్ కొడుతున్న నేపథ్యంలో మెగాస్టార్ కు కూడా భారీ హిట్ కావాలని ఫ్యాన్స్ వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు చిరు విశ్వంభర సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. బింబిసార సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు వశిష్ఠ. ఇప్పుడు చిరంజీవితో విశ్వంభర సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమాను సోషియో ఫాంటసీ కంటెంట్ తో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో స్టార్ హీరోయిన్ త్రిష హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవలే త్రిష షూటింగ్ లో జాయిన్ అయ్యింది.ఈ సినిమా పై మెగా ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా గురించి ఓ ఆసక్తికర వార్త ఇప్పుడు ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో ఎమోషన్స్ , సెంటిమెంట్ ఎక్కువ ఉంటుందని అంటున్నారు. అంతే కాదు ఈ సినిమాలో చిరంజీవి ఐదుగురు చెల్లెళ్లకు అన్న గా కనిపిస్తారని అంటున్నారు.గతంలో చిరంజీవి హీరోగా నటించిన హిట్లర్ సినిమా స్టైల్ లోనే ఈ సినిమా ఉంటుందని అంటున్నారు. హిట్లర్ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పుడు మరోసారి అదే స్టైల్ లో సినిమా తెరకెక్కిస్తున్నారట వశిష్ఠ. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది. అయితే మెగాస్టార్ సినిమాల్లో జగదేకవీరుడు అతిలోక సుందరి సినిమా అంటే తనకు ఇష్టమని.. అదే తరహాలో సినిమాను తెరకెక్కించాలని అనుకుంటున్నా అని గతంలో వశిష్ఠ అన్నారు. ఇప్పటివరకు విడుదల చేసిన మోషన్ పోస్టర్స్ చూస్తుంటే ఈ సినిమా ఓ సోషియో ఫాంటసీ మూవీలానే కనిపిస్తుంది. మరి త్వరలోనే దీని పై క్లారిటీ వస్తుందేమో చూడాలి.

## కొత్త బిజినెస్ లోకి అడుగుపెట్టనున్న మాస్ మహారాజా..



**తెలంగాణ వీణ , సినిమా :** చాలా మంది హీరోలు.. సినిమాలతో పాటు ఇతర వ్యాపారాల్లోనూ అడుగులు పెడుతూ ఉంటారు. ఇప్పటికే మన హీరోలు చాలా మంది రకరకాల బిజినెస్ లలో బిజీబిజీగా గడుపుతున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు, అల్లు అర్జున్ లాంటి స్టార్ హీరోలు థియేటర్స్ బిజినెస్ లో ఉన్నారు. అలాగే మరోకొంతమంది హీరోలు కూడా రకరకాల బిజినెస్ చేస్తున్నారు. ఇక హీరోయిన్స్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. తాజాగా ఓ సీనియర్ హీరో కూడా ఇప్పుడు బిజినెస్ లోకి అడుగుపెడుతున్నారని తెలుస్తుంది. మాస్ మహారాజ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. హిట్లు, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. ఇప్పటికే రవితేజకు ప్రొడక్షన్ హౌస్ ఉన్న విషయం తెలిసిందే. ఈ బ్యానర్ లో కొన్ని సినిమాలు కూడా నిర్మించారు రవితేజ. ఇక ఇప్పుడు మరో బిజినెస్ లోకి అడుగు పెడుతున్నారట మన మాస్ మహారాజ.రవితేజ కూడా హైదరాబాద్ లో మల్టీ ప్లెక్స్ బిజినెస్ లోకి అడుగు పెడుతున్నారని తెలుస్తోంది. ఏషియన్ గ్రూప్ తో కలిసి రవితేజ థియేటర్స్ ను ఏర్పడట చేయనున్నారని టాక్ వినిపిస్తుంది, హైదరాబాద్ లోని దిల్ షుక్ నగర్ లో రవితేజ మల్టీప్లెక్స్ ఏర్పాటు చేయనున్నారని అంటున్నారు. ఇప్పటుకే ఏషియన్ గ్రూప్ తో కలిసి మహేష్ బాబు, అల్లు అరున్, విజయ్ దేవరకొండ లాంటి హీరోలు మల్టీ ప్లెక్స్ బిజినెస్ లో ఉన్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు రవితేజ కూడా ఇదే బిజినెస్ లోకి అడుగుపెడుతున్నారని తెలుస్తుంది. ఇక రవితేజ సినిమాల విషయానికొస్తే ఇటీవలే ఈగల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు రవితేజ. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ రవితేజకు సాలిడ్ హిట్ మాత్రం దక్కడం లేదు. ఈగల్ సినిమా తర్వాత హరీష్ శంకర్ డైరెక్షన్లో మిస్టర్ బచ్చన్ అనే సినిమా చేస్తున్నాడు రవితేజ.

## గంజాయితో పట్టుబడ్డ షణ్ముఖ్





**తెలంగాణ వీణ , సినిమా :** ప్రముఖ యూట్యూబర్, బిగ్ బాస్ 5 రన్నరప్ షణ్ముఖ్ జస్వంత్ గంజాయితో పట్టుపడ్డాడు. ఇంట్లో గంజాయి తీసుకుంటుండగా.. షణ్ముఖ్‌ను పోలీసులు పట్టుకున్నారు. డ్రగ్ కేసులో అతడిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. షణ్ముఖ్‌తో పాటు అతడి సోదరుడు సంపత్ వినయ్‌ని కూడా మరో కేసులో అరెస్ట్ చేశారు. అన్న కోసం వెళితే.. తమ్ముడు పోలీసులకు చిక్కడం ఇక్కడ విశేషం. షణ్ముఖ్ అరెస్టు కావడం ఇది తొలిసారి కాదు. గతంలో హిట్ అండ్ రన్ కేసులో అరెస్టు అయ్యి విడుదలయ్యాడు.విషయంలోకి వెళితే... డాక్టర్ అయిన మౌనిక అనే యువతిని తాను పెళ్లి చేసుకుంటానని షణ్ముఖ్ జస్వంత్ సోదరుడు సంపత్ వినయ్ మాట ఇచ్చాడు. అయితే మౌనికను మోసం చేసి.. ఆరు రోజుల్లో పెళ్లి ఉండగా మరో అమ్మాయిని సంపత్ వివాహం చేసుకున్నాడు. విషయం తెలిసిన మౌనిక.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సంపత్‌ను ప్రశ్నించేందుకు అతడి ఫ్లాట్‌కు వెళ్లారు. అక్కడ షణ్ముఖ్ డ్రగ్ తీసుకుంటూ దొరికిపోయాడు. ఇది చూసి పోలీసులు షాక్ అయ్యారు.షణ్ముఖ్, సంపత్‌లను మౌనిక వీడియో తీస్తుండగా.. డ్రగ్స్ మత్తులో ఉన్న యూట్యూబర్ (షణ్ముఖ్ జస్వంత్) వీడియో తీయొద్దంటూ గొడవ చేశాడు. దాంతో అన్నా, తమ్ముడు ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు ఇద్దర్ని అరెస్టు చేసి.. వేర్వేరు కేసులు నమోదు చేశారు. షణ్ముఖ్‌పై డ్రగ్స్ కేసు, సంపత్‌పై చీటింగ్ కేసు పెట్టినట్లు తెలుస్తోంది. విషయం తెలిసిన ఫాన్స్.. షణ్ముఖ్‌పై మండిపడుతున్నారు.

## ఇండస్ట్రీ లోకి దళపతి విజయ్ తనయుడు



**తెలంగాణ వీణ , సినిమా :** సినిమా నటుల పిల్లలు సినిమా నటులుగా మారడం దశాబ్దాలుగా చూస్తూనే ఉన్నాం.. తమిళ సూపర్‌స్టార్ దళపతి విజయ్ తనయుడు కూడా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టబోతున్నాడు. రెండేళ్ల క్రితం దళపతి విజయ్ కొడుకు సినిమా రంగ ప్రవేశం గురించి వార్తలు వచ్చాయి, విజయ్ సేతుపతి విజయ్ కొడుకును ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నారని వార్తలు కూడా వచ్చాయి. అయితే ఇటీవలి వార్తల ప్రకారం దళపతి విజయ్ తనయుడు తన తండ్రిలా నటుడిగా మారకుండా దర్శకుడిగా మారుతున్నాడట.దళపతి విజయ్ తనయుడు జేసన్ సంజయ్ సినిమా డైరెక్టర్ కావాలని కలలు కంటున్నాడట. దాని కోసం సన్నాహాలు ప్రారంభించాడు. గతంలో జాసన్ తన తండ్రితో కలిసి కొన్ని సినిమాల్లో అతిథి పాత్రల్లో నటించాడు. అయితే జేసన్ హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇస్తాడని అంతా భావించారు. అయితే జాసన్ ఆసక్తి నటన కంటే దర్శకత్వంపైనే ఎక్కువ0 ఉందట. దాంతో జాసన్ సంజయ్ తన మొదటి చిత్రానికి దర్శకత్వం వహించేందుకు సిద్ధమవుతున్నాడని తెలుస్తోంది. తన మొదటి సినిమాకు హీరోగా స్టార్ నటుడ్ని ఎంపిక చేసుకున్నాడట.విజయ్ కొడుకు కథతో సినిమా తీస్తామని లైకా ప్రొడక్షన్స్ గతంలోనే ప్రకటించింది. అప్పటి నుంచి ఈ సినిమాలో నటించే నటీనటులపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. మరో తమిళ స్టార్ నటుడు విక్రమ్ కుమారుడు ధ్రువ్ విక్రమ్ హీరోగా.. విజయ్ సేతుపతి విలన్ పాత్రలో నటించనున్నాడని వార్తలు వచ్చాయి. కానీ విజయ్ కొడుకు తన మొదటి చిత్రానికి పాన్ ఇండియా స్టార్ నటుడు దుల్కర్ సల్మాన్‌ను ఎంచుకున్నాడట.జాసన్ టొరంటో ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ నుండి ఫిల్మ్ ప్రొడక్షన్‌లో పట్టా అందుకున్నాడు. అంతే కాదు అతను లండన్ ఫిల్మ్ స్కూల్ నుండి స్క్రీన్ రైటింగ్ శిక్షణ కూడా పొందాడు. ఇంతకుముందు సుధా కొంగర, అల్ఫోన్స్ పుథేరన్ సినిమాల్లో నటించే అవకాశం జేసన్‌కి వచ్చినప్పటికీ, దర్శకత్వంపై ఆసక్తి తో వాటిని వదులుకున్నట్లు సమాచారం. ఇప్పుడు, జాసన్ తన మొదటి చిత్రాన్ని దుల్కర్ సల్మాన్‌తో చేస్తున్నాడు అలాగే ఈ చిత్రానికి AR రెహమాన్ కుమారుడు AR అమీన్ సంగీతం అందించనున్నాడట. ప్రముఖ తమిళ దర్శకుడు శంకర్ కూతురు అదితి ఈ సినిమా ద్వారా హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది. వీలైనంత త్వరగా సినిమా సెట్స్ పైకి వెళ్లనుందని టాక్ .